**U-12-A**

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2018 - 2019)

## సాంఘికశాస్త్రం

## తెలుగు మీడియం

## పార్టు - ఎ & బి

తరగతి : 7 (గరిష్ఠ మార్కులు : 80) సమయం : 2.45 ని॥

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30 గం. సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో మూడు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయాలి.
7. సమాధానం స్పష్టంగా రాయాలి.
8. సెక్షన్ - 3 లో వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అంతర్గత ఎంపిక ఉంటుంది.

మార్కులు : 60 పార్ట్ - ఎ సమయం : 2 గం॥లు

### సెక్షన్ - I

సూచనలు : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. $4 \times 2 = 8$

1. భౌతిక పటాల వల్ల ఏవైనా రెండు ఉపయోగాలు రాయండి.
2. అడవులు పరిరక్షణ గురించి ఏవైనా రెండు నినాదాలు రాయండి.
3. భూగర్భ జలాలను పెంచడానికి ఏవైనా రెండు మార్గాలను సూచించండి.
4. మీ పాఠ్యపుస్తకంలో చర్చించిన ఏ యే సన్నివేశాలు రుద్రమదేవి ధైర్య సాహసాలు గల వీరవనిత అనే అభిప్రాయాన్ని మీకు కలిగించాయి?

### సెక్షన్ - II

సూచనలు : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు. $5 \times 4 = 20$

5. చోళులు పరిపాలనలో దేవాలయాల ప్రాముఖ్యతను గురించి రాయండి.

[ Turn Over

6. కింది పట్టికను పరిశీలించి ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.


మంచినీటి విస్తరణ

| క్ర. సం. | మంచినీటి వనరు | విస్తరణ శాతం |
|---|---|---|
| 1 | మంచు దిబ్బలు – హిమానీ నదాలు | 68.7% |
| 2 | భూగర్భ జలాలు | 30.1% |
| 3 | ఉపరితలపు నీరు (చెరువులు, చిత్తడినేల, నదులు) | 0.3% |
| 4 | ఇతరం | 0.9% |

ఎ) భూమి మీద అత్యధిక శాతం మంచినీటి విస్తరణ ఎక్కడ ఉంది?

బి) ఉపరితలపు నీరు లభ్యతలో ఉన్న ఏవైనా రెండు వనరులు రాయండి.

7. పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




ఎ) చిత్రావతి నది ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ప్రధాన నదీ వ్యవస్థలో భాగంగా ఉంది?

బి) ఆంధ్రప్రదేశ్‌లోని రెండు ప్రధాన నదీ వ్యవస్థలు ఏవి?

8. తుఫానులు / వరదలు లాంటి విపత్తుల సమయంలో ప్రజలకు సహాయం చేయుటంలో ప్రస్తుత ప్రభుత్వాల పాత్ర గురించి రాయండి.

9. విజయనగర రాజులు తెలుగు సాహిత్యాభివృద్ధికి చేసిన సేవలు, వారు పోషించిన పాత్ర గురించి రాయండి.

[ Contd... 3rd

## సెక్షన్ - III

సూచనలు : 1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు.
3. ఈ ప్రశ్నలకు అంతర్గత ఎంపిక అవకాశం కలదు 4 × 8 = 32

10. ఎ) జలచక్రంలోని ప్రధాన దశలను తెలపండి.

(లేదా)

బి) వ్యవసాయాభివృద్ధికోసం కాకతీయులు చేసిన కృషిని వివరించండి.

11. ఎ) కింది పేరాను చదివి ప్రశ్నకు సమాధానం రాయుము.

గత ఇరవై, ముప్పై సంవత్సరాల నుండి చెరువులను నిర్లక్ష్యం చేయడంవల్ల అవి ఎక్కడికక్కడ తెగిపోతున్నాయి. చెరువులలో పూడిక తీయడంలేదు, మరమ్మత్తులు సక్రమంగా జరగడంలేదు. ప్రజలుకూడా క్రమేణా చెరువుభూమిని ఇండ్ల నిర్మాణానికో, వ్యవసాయానికో ఉపయోగించడం ప్రారంభించారు.

ప్రశ్న :- చెరువులు మానవ చర్యలవల్ల కనుమరుగౌతున్నాయనే వ్యాఖ్యతో మీరు ఏకీభవిస్తారా? ఎందుకు?

(లేదా)

బి) "జల సంరక్షణే - జన సంరక్షణ" అన్న వ్యాఖ్యపై మీ భావాలు తెలపండి.

12. ఎ) కింది పట్టికను చదివి దిగువ ప్రశ్నలకు సమాధానాలిమ్ము.

| క్ర. సం. | చక్రవర్తి పేరు | పాలనా కాలం | ముఖ్యాంశాలు |
|---|---|---|---|
| 1 | బాబర్ | 1526-1530 AD | మొఘల్ సామ్రాజ్య స్థాపకుడు, మొదటి పానిపట్టు యుద్ధంలో విజేతగా నిలిచారు. |
| 2 | హుమయూన్ | 1530-1556 AD | బాబర్ కుమారుడు. షేర్‌ఖాన్ చేతిలో ఓడిపోయిన మొఘల్ చక్రవర్తి |
| 3 | అక్బర్ | 1556-1605 AD | రెండవ పానిపట్టు యుద్ధంలో విజేతగా నిలిచాడు.<br>సుల్హ్-ఇ- కుల్ (ప్రపంచ శాంతి) అనే భావనను ప్రవేశపెట్టినారు.<br>అక్బర్ ఆస్థాన సభ్యుడు-మిత్రుడు అబుల్ ఫజల్ |
| 4 | జహంగీర్ | 1605-1627 AD | అక్బర్ కుమారుడు. సుల్హ్-ఇ-కుల్‌ని అనుసరించారు. |
| 5 | షాజహాన్ | 1627-1658 AD | ఎర్రకోట నిర్మాణం, తాజ్‌మహల్ నిర్మాణం |
| 6 | ఔరంగజేబు | 1658-1707 AD | షాజహాన్ కుమారుడు. బీజాపూర్, గోల్కొండలను ఆక్రమించారు. |

[ Turn Over

ఎ) మొఘల్ చక్రవర్తులలో ప్రపంచశాంతిని ప్రతిపాదించిన మొదటి వారెవరు?

బి) భారత ప్రధాని ప్రతీ సంవత్సరం అగష్టు 15వ తేదీనాడు జాతినుద్దేశించి ప్రసంగించే ఎర్రకోటను నిర్మించిన వారెవరు?

సి) మొఘల్ రాజులలో మొదటిసారిగా ఇతర రాజులచేతిలో ఓడిపోయిన వారెవరు?

డి) మొఘల్ చక్రవర్తులలో అత్యధిక కాలం పాలించిన వారెవరు?

(లేదా)

బి)

| క్ర. సం. | నదిపేరు | నది జన్మస్థానం | ఉపనది పేరు | కలిసే సముద్రం |
|---|---|---|---|---|
| 1 | గోదావరి | నాసిక్ | మంజీరా | బంగాళాఖాతం |
| 2 | కృష్ణా | మహాబలేశ్వర్ | తుంగభద్రా | బంగాళాఖాతం |
| 3 | కావేరి | బ్రహ్మగిరి | హేమావతి | బంగాళాఖాతం |
| 4 | పెన్నా | నందిదుర్గ | పాపఘ్ని | బంగాళాఖాతం |
| 5 | గంగానది | గంగోత్రి | యమునా | బంగాళాఖాతం |

పై పట్టికను పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబులు రాయండి.

ఎ) 'తుంగభద్రా' నది ఏ నదీ వ్యవస్థకు ఉపనది?

బి) పైన పేర్కొన్న నదులలో ఏ నదీ వ్యవస్థ ఉత్తర భారతదేశానికి చెందినది?

సి) హిమాలయాలలో జన్మించే నది ఏది?

డి) "దక్షిణ గంగ"గా పిలువబడే నది ఏది?

13. ఎ) Part – B లో మీకు ఇవ్వబడిన భారతదేశ పటంలో కింది వాటిని గుర్తించండి.

1. కోల్‌కతా
2. అమరావతి
3. పశ్చిమ కనుమలు
4. శ్రీలంక

బి) 1. భారతదేశంలో పశ్చిమ దిక్కులో ఉన్న దీవులు
2. దక్షిణ భారతదేశంలో అతిపెద్ద నది
3. భారతదేశ ఉత్తర సరిహద్దు ఉన్న పర్వతాలు
4. భారతదేశంలో తరచు తుఫానులు సంభవించే తూర్పు సరిహద్దు భాగం

Marks:

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2018 - 2019)

## సాంఘికశాస్త్రం

## తెలుగు మీడియం

## పార్టు - బి

తరగతి : 7 (గరిష్ఠ మార్కులు : 20) సమయం : 30 ని॥లు

| విద్యా ప్రమాణం | AS 1 | | | | AS 2 | AS 3 | | AS 4 | | | AS 5 | | AS 6 | | | మొత్తం | గ్రేడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 32M | | | | 8M | 12M | | 8M | | | 12M | | 8M | | | 80 | |
| ప్రశ్న సంఖ్య | 1 | 5 | 10 | 14-31 | 11 | 6 | 12 | 3 | 8 | 32-33 | 7 | 13 | 2 | 4 | 9 | 33 | |
| పొందిన మార్కులు | | | | | | | | | | | | | | | | | |
| మొత్తం | | | | | | | | | | | | | | | | | |

విద్యార్థి పేరు : ................................................ క్రమ సంఖ్య : ..........................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.
3. ప్రతి ప్రశ్నకు 1 మార్కు.

14. అష్టదిగ్గజాలు అనగా
   ఎ) విజయనగర రాజుల కాలం నాటి ప్రధాన చక్రవర్తుల సమూహం
   బి) శివాజీ కాలం నాటి పరిపాలన బృందము
   సి) చోళుల కాలం నాటి సభ సభ్యులు
   డి) శ్రీకృష్ణ దేవరాయలు ఆస్థానకవుల సమూహం

15. వర్షపాతాన్ని దీనిని ఉపయోగించి కొలుస్తాము ( )
   ఎ) థర్మామీటర్ బి) రెయిన్‌గేజ్ సి) బారోమీటర్ డి) ఎనిమోమీటర్

16. కింది వానిలో భవిష్యత్తులో వరదల సమస్య అధికమవ్వటానికి ప్రధాన కారణం ( )
   ఎ) వర్షపాతం తక్కువగా ఉండటం బి) నీటికాలుష్యం అధికమవ్వటం
   సి) సముద్ర ప్రవాహాలు డి) పట్టణీకరణ

17. తంజావూర్ పట్టణాన్ని నిర్మించిన రాజు ( )
   ఎ) మొదటి రాజరాజు బి) మొదటి రాజేంద్రుడు
   సి) విజయాలయుడు డి) నరసింహవర్మ

[ Turn Over

18. భారతదేశంలో క్రీ.శ. 7-12 శతాబ్దాలలో వివిధ ప్రాంతాలను పరిపాలించిన రాజవంశాల సరైన కాలక్రమం

ఎ) రాజపుత్రులు - కాకతీయులు - విజయనగర రాజులు
బి) విజయనగర రాజులు - రాజపుత్రులు - కాకతీయులు
సి) కాకతీయులు - విజయనగర రాజులు - రాజపుత్రులు
డి) విజయనగర రాజులు - కాకతీయులు - రాజపుత్రులు

19. మోటుపల్లి ఓడరేవుతో సంబంధమున్న రాజవంశం ( )

ఎ) విజయనగర బి) చోళులు
సి) కాకతీయులు డి) పశ్చిమ చాళుక్యులు

20. "నైరుతి ఋతుపవనాలు" ఈ కాలంలో ప్రారంభమౌతాయి ( )

ఎ) చలికాలం బి) వేసవికాలం సి) వసంతకాలం డి) శరత్కాలం

21. 'డాగర్‌బ్యాంకు' అనే ప్రాంతం ఈ పరిశ్రమకు ప్రసిద్ధి చెందింది. ( )

ఎ) కోళ్ళ పరిశ్రమ బి) మత్స్య పరిశ్రమ
సి) పాడి పరిశ్రమ డి) పండ్ల పరిశ్రమ

22. యూరప్ ఖండానికి పశ్చిమాన ఉన్న మహాసముద్రం ( )

ఎ) హిందూ బి) పసిఫిక్ సి) ఆర్కిటిక్ డి) అట్లాంటిక్


23. ప్రపంచంలోనే పరిశుభ్రమైన నీరు లభించే విక్టోరియా సరస్సు నుండి ప్రారంభమయ్యే నది. ( )

ఎ) వోల్గా బి) నైలు సి) కాంగో డి) నైజర్

24. భారత యుద్ధ తంత్రంలో తుపాకులను, మరఫిరంగులను ప్రవేశపెట్టిన వారు ( )

ఎ) ఘోరి మహమ్మద్ బి) మహ్మద్ బిన్ తుగ్లక్
సి) శ్రీకృష్ణదేవరాయలు డి) బాబర్

25. ( )




పై చిత్రంలో '2' సంఖ్యచే సూచించబడే సముద్ర నేల స్వరూపం

ఎ) ఖండతీరపు అంచు బి) ఖండతీరపు వాలు
సి) సముద్ర అగాధం డి) సముద్ర మైదానం

[ Contd... 3rd

26. కింది వాటిలో ద్వీపకల్ప దేశానికి ఉదాహరణ ( )

ఎ) ఇంగ్లాండ్ బి) ఇటలీ సి) జర్మనీ డి) స్విట్జర్లాండ్

27. మానవ సంతతి ఆవిర్భావం ఏ ఖండంలో జరిగింది? ( )

ఎ) ఉత్తర అమెరికా బి) ఆఫ్రికా
సి) దక్షిణ అమెరికా డి) ఐరోపా

28. కింది వానిలో సరైన జత ఏది? ( )

ఎ) సాళువ నరసింహరాయులు - అబ్దుల్ రజాక్
బి) రెండవ దేవరాయలు - డోమింగ్ పెయిజ్
సి) రుద్రమదేవి - మార్కోపోలో
డి) శ్రీకృష్ణదేవరాయలు - న్యూనిజ్

29. కాంటూర్ రేఖలు సమానమైన ________ ప్రాంతాలను కలుపుతూ గీసే రేఖలు ( )

ఎ) వర్షపాతం బి) ఉష్ణోగ్రత సి) శీతోష్ణస్థితి డి) ఎత్తు

30. "కితాబ్ - ఉల్ - హింద్" అరబిక్ గ్రంథాన్ని రచించినవారు ( )

ఎ) అబుల్ ఫజల్ బి) ఆల్ బెరూని
సి) జహంగీర్ డి) మహమ్మద్ గజనీ

31. చెక్‌డ్యాంలు ఈ క్రింది వాటిలో దేనికి ఉపయోగపడతాయి? ( )

ఎ) విద్యుత్ ఉత్పత్తి బి) అధిక వర్షపాతం
సి) భూగర్భ జలాల పెరుగుదల డి) నేల క్రమక్షయం పెరుగుదల

32. ప్రస్తుతం చెరువుల పూడికతీత చేయుటకు మన రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకం ( )

ఎ) పొలం పిలుస్తోంది బి) ఇంకుడు గుంతలు
సి) వనం - మనం డి) నీరు - చెట్టు

33. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖామంత్రి ( )

ఎ) యనమల రామకృష్ణుడు
బి) నారా లోకేష్
సి) గంటా శ్రీనివాసరావు
డి) దేవినేని ఉమామహేశ్వరరావు

# DISTRICT COMMON EXAMINATION BOARD

Name ............................................................. Section ........... No. ............

